కవిరాజ్ ఎన్. ఎన్. సేన్‌వారి
బసంతకుసుమాకర రస
మూత్రవ్యాధులను, వార్ధక్య సంబంధమైన వ్యాధులను వశింపజేయును.
కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ & కంపెనీ,
ప్రైవేట్ లిమిటెడ్.
18/1 & 19, లోయర్ చిత్పూర్ రోడ్.
కలకత్తా-1.

Regd No. M. 1118.

సంపుటం 48 సంచిక 133

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K NAGESWARA RAO

దంతములను శుభ్రపరచి
యిగుళ్లను బలపరచును...
బెంగాల్ కాలిఘాట్ పల్లుపొడి
యూనివర్సల్ కెమికల్ ఇండస్ట్రీస్,
మదరాస్-7.

ఒధవారం 4-10-1961 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

ఏకోన్ముఖంగా ఎన్నికల్లో పోటీచేసినపుడే కాంగ్రెస్‌కు గెల్పు సులభం

భారత కాంగ్రెస్ సంఘసమావేశం ప్రారంభిస్తూ అధ్యక్షుని ఉద్బోధ

ఆంధ్ర మైసూరులలో ఏర్పడ్డ ఐకమత్యం అన్ని రాష్ట్రాలకు ఆదర్శప్రాయమని సలహా

ఎన్నికల ప్రణాళిక ముసాయిదా: ధేబర్ ప్రతిపాదన

మధుర, అక్టోబర్ 4:

"విభేదాలను విస్మరించి ఎన్నికలముందు ఐకమత్యముతో మెలగవలసిందిగా ఇవాళ ఉదయం అఖిలభారత కాంగ్రెసుసంఘంసమావేశములో మాట్లాడుతూ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నీలం సంజీవరెడ్డి కాంగ్రెసు కార్యకర్తలను హెచ్చరించారు.

ఆంధ్ర, మైసూర్ లలో ఇప్పుడు పరిపూర్ణమైన ఐకమత్యము ఏర్పడినందున, ఇతర రాష్ట్రాలుకూడ వారిని అనుసరించాలని ఆయన కోరారు.

"కాంగ్రెసు వాదులలో తేడాలు వున్న సంగతి తెలుసు. చిన్నచిన్న విభేదాలవల్ల ఏమీ చిక్కు లేదు. అవసరము వచ్చినప్పుడు కాంగ్రెసువాగులు ఉదాత్తముగా వ్యవహరించిన సందర్భాలు కూడా నాకు తెలుసును. విభేదాలను విస్మరించవలసిన సమయం ఇది" అని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

కాంగ్రెస్ సంఘ సమావేశం ఈ ఉదయం 10-15 గంటలకు ప్రారంభమైంది. ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ కార్యవర్గ సమావేశమంచి టాపులేని కాళ్లలో బయలుదేరి కాంగ్రెస్ సంఘం సమావేశ మవుతున్న పెండాల కు వచ్చారు. ప్రోటోకాలు, సమావేశ ప్రాంగణంలో అసంఖ్యాక ప్రజలు జయధ్వానాలు చేశారు.

సమావేశం ఉదయం 9-30 కి ప్రారంభంకావలసి ఉండెనుకాని కార్యవర్గం విదేశాంగవిధానం, జాతీయ సమైక్యత తీర్మానాలను చర్చించడం పూర్తి కావండున అరగంట ఆలస్యమైంది.

కాంగ్రెస్ సంఘ సమావేశం ఇంకా కొన్ని గంటలకు మొదట వుతుందనగానే, పభాపతి పూర్తిగా కిక్కిరిసిపోయింది. సమావేశం ప్రారంభిస్తేయేవరకూ నాదస్వర కచేరీ జరిగింది.

కాంగ్రెస్ అధ్యక్షుడు ఇంకా ఇలా చెప్పుచున్నప్పుడు అధ్యక్షుల జాబితా కోసము, ప్రణాళికకోసము ఇతరపార్టీల వారు కాచుకొని కూర్చున్నారు. మన బలాబలాట్లు, బలహీనతలవల్ల లాభము పొందాలని వారి ఉద్దేశ్యము. అందువలన కాంగ్రెసువారు ఐకమత్యముతో వుండడము మరింతఅవసరం. అందువలన ఎన్నికల్లో కాంగ్రెసుకు విజయము సులువు అవుతుంది.

సాధారణ ఎన్నికలు రానున్నందున, ఇతర పరిస్థితులవలను రానున్న కొద్ది నెలలు సంక్షుభిత కష్టమగాను, చిక్కుగాను వుంటాయి. మనము చాలా జాగ్రత్తగా, అప్రమత్తితో వుండవలసి వుంటుంది.

జాతీయ సమైక్యత గూర్చిన ప్రస్తావన మొదటలో దుర్గాపూర్ లో వచ్చింది. అతరువాత ప్రభుత్వము పూనుకొని ఇటవల ఢిల్లీలో ఒక మహాసభను జరిపారు. ఆ విధముగా కాంగ్రెస్ ఏర్పాటుచేసిన జాతీయ సమైక్యతా సంఘం లక్ష్యము నెరవేరి పత్రిలితాలు లభించాయని చెప్పవచ్చును

సమైక్యతా ఉపసంఘం ప్రేరణతో జరిగిన ఢిల్లీ మహాసభ నిర్ణయాలను అఖిలభారత కాంగ్రెసుసంఘము శ్రద్ధగా పరిశీలించి మహాసభ ప్రకటనను ఆమోదించి అమలు జరుపవలసి వుంటుంది. అందుకు కాంగ్రెసువాదులలో కృతనిశ్చయము, దీక్ష కావాలి.

దేశము అన్నా, దేశీయ సమస్యలు కున్న ప్రత్యేకమైన ఆసక్తి అంతవున్నా అంతర్జాతీయ సంఘటనలను మనము విస్మరించుటకు వీలులేదు అంగుళాలు ముఖ్యముగా హామ్మర్షెల్డ్ మరణం, కాంగోలో శ్యనహారములు వున్నాయి. అందువలన అఖిలభారత కాంగ్రెసుసంఘం అంతర్జాతీయ వ్యవహారాలనుగూర్చి ఒక తీర్మానము చేయవలసి వుంటుంది.

మహాసభ నిమిత్తము చిక్కటి ఏర్పాట్లు చేసినందుకు కాంగ్రెసు అధ్యక్షుడు ముఖ్యమంత్రి శ్రీ కామరాజుకు, మద్రాసు మంత్రులకు అభినందనలు తెలిపారు.

అంతకుపూర్వము ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ ఓ. వి. అళగేశన్ ప్రతినిధులకు స్వాగతము చెప్పారు.

శ్రీ యు. యన్. ధేబర్ ఎన్నికల ప్రణాళిక ముసాయిదాను అఖిలభారత కాంగ్రెసుసంఘం ఆమోదము నకు వుంచుతూ వచ్చేఎన్నికల్లో కేవలం ప్రజలమద్దతును సంపాదించడమేగాక కాంగ్రెసుకు సాధించవలసిన మహాత్కార్యాలు అనేకమువున్నాయని అన్నారు. మనము అనుసరించవలసిన నూతన సరళీ జీవితవిధానము అంతరార్థమును, విశేషములను ప్రజలకు ప్రబోధించడము అవసరం అని చెప్పారు

శ్రీ ధేబర్ ఇంకా ఇల్లా చెప్పారు: "ఆరేళ్ళ క్రిందట ఈ మద్రాసు రాష్ట్రంలోనే ఆవడిలో సామ్యవాద సరళి సమాజ స్థాపన బాధ్యతను స్వీకరించాము. అది కేవలం నిశాదమును నిలచిపోకుండా చూడవలసిన బాధ్యత కాంగ్రెసువాదులపైనవుంది. వచ్చే ఎన్నికలలో సామ్యవాద సరళి సమాజమును స్థాపిస్తామని చెప్పడమేగాక మనము అనుసరించదలచిన జీవిత విధానము స్వభావమును, అర్థమును వివరించదలచాము.

పండురంగిని క్షి నెహ్రూ దర్శనం

మధుర, అక్టోబరు 3. సుప్రసిద్ధమైన మధుర మీనాక్షి దేవాలయాన్ని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ నేడు విచ్చేసినప్పుడు నాదస్వరాల గానంతో ఆలయం ఆలకు మంగళహారతి పోయింది.

ప్రధాని అనుకోకుండా యీ దేవాలయానికి రావటంతో అక్కడ కిట కిట లాడుతున్న వేలాది స్త్రీలు పురుషులు పిల్లలు మహా సంభ్రమంతో తొక్కిళ్లాడారు వారికది పర్వ దినమైంది "జవహర్ లాల్ నెహ్రూ వర్ధిల్లాలనే నినాదాలతో ఆలయమంతా ప్రతిధ్వనించింది. చాలామంది ఆయనకు పాదాభివందనంచేశారు.

శ్రీ నెహ్రూ యీ దేవాలయంలోని బ్రహ్మాండమైన శిల్పాలను సంభ్రమాశ్చర్యాలతో తిలకించి పొగడారు.

గర్భగుడిలోని ప్రధాన అర్చకులు ఆయనకు ఆలయమర్యాదలతో స్వాగతం చెప్పి హారతి యిచ్చారు శ్రీ నెహ్రూ తిలకు సరిగంచుపట్టు వస్త్రాన్ని చుట్టారు. (పరివట్టం) నుదుట తిలకం దిద్దారు

ప్రధానితో కూడా ఉన్న ఆయన కుమార్తె శ్రీమతి ఇందిరాగాంధీకి పట్టు వస్త్రాన్ని బహూకరించారు

నేత్రపర్వంగా అలంకరించబడిన చిన్న చిన్న ఏనుగు గున్నలు ప్రధాన మంత్రికి వందన సమర్పణ చేశాయి. అందులో ఒకదానిని ఆయన ముద్దుగా స్పృశించారు.

మద్రాస్ ముఖ్యమంత్రి శ్రీ కామరాజ నాడార్ దేవాలయంలోని వివిధ విగ్రహాలను ప్రధానికి వివరించి చెప్పారు.

సప్త స్వరాలను పలికే సంగీత స్తంభాన్ని కూడా ఆయన చూచారు. ఒక ఇనుపముక్కను తీసుకొని ఆయన వాటిని స్వయంగా మ్రోగించి చూచారు

రైల్వే క్వార్టర్లపై బందిపోట్లు దాడి

రు. 10 వేలు విలువగల ఆస్తి లూటీ

కడ్గడి, అక్టోబరు 3: 12 మంది సాయుధులయిన బందిపోటు దొంగలు ఫర్గడ్-కాన్‌గంజ్ సెక్షన్‌లో గుడ్డెన్ బోయ్ రైల్వేస్టేషన్‌పై గతరాత్రి దాడి చేసి రు. 200 రొక్కం రైల్వే క్వార్టర్లలో రు. 10 వేల విలువగల ఆస్తి లూటీ చేశారు

బందిపోటు దొంగలందరూ బాగా గుర్తుపట్టలేకుండా వున్నారు. రైల్వే స్టేషన్ని, రైల్వే క్వార్టర్లను వారు గుర్తుపట్టారు. దొంగలు వారిని కట్టివేసి రైల్వేలకు ప్రవేశించి మందహాసంతో స్టేషన్ రూంలోకి కరచాలనంచేస్తూ, కొనుంమీద గుర్రులకట్టిన కురిపించారు. తేరిపడేశారు యిచ్చేయమని గర్జించారు. స్టేషన్‌లోవున్న డబ్బు తదితర విలువయిన వస్తువులను స్వాధీనం చేసుకుని, దొంగలు రైల్వేక్వార్టర్లపై పడ్డారు. అక్కడ ఆఫీసర్లలో నివశించే స్త్రీలను పురుషులను తీవ్రంగా బాధిస్తూ గుర్తించలేక పారిపోయారు

రాజభవన్ వార్తలు

హైదరాబాద్, అక్టోబర్ 3: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కె. యస్. కట్టూ, విద్యామంత్రి శ్రీ ఎస్. డి. శర్మ రాజభవనము విడిచివెళ్లారు

గవర్నరు చేగంపేట విమానాశ్రయంలో ప్రధానమంత్రిని కలుసుకున్నారు.

బాంబుటసంఘం రిపబ్లిక్ కార్యదర్శి శ్రీ డి. ఎస్. రాజారావు, కోశాధికారి శ్రీ ఎస్. నారాయణదాస్ సాయంత్రం గవర్నరును కలుసుకున్నారు.

అఖిలభారత ఖాదీ గ్రామపరిశ్రమల సంఘం యాజమాన్యాన మొన్న 2-వ రాజాజీహాలులో గాంధి జయంతి సభ జరిగినప్పుడు కేంద్రమంత్రి శ్రీ జగ్జీవన్‌రామ్ ప్రసంగించారు. శ్రీ వెంకటాచలపతి అధ్యక్షత వహించారు.

సమితిప్రధాన కార్యదర్శిసమస్య

కొత్తఏర్పాట్లు కార్యనిర్వహణ బలపడేట్లుగా ఉండాలని కాంగ్రెస్ కార్యవర్గం సూచన

హామర్షెల్డ్ మృతికి సంతాపం: అంతర్జాతీయ సంస్థచే క్షుణ్ణంగా దర్యాప్తు జరిపించాలని సిఫారసు

మధుర, అక్టోబరు 4.

ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి శ్రీ డాగ్ హామర్ షెల్డ్ పరమపదించినందున ఇక సమితి కార్యకలాపాలు కొనసాగేందుకు జరిగే కొత్త ఏర్పాట్లు సమితి నిర్వాహకాధికారాన్ని పెంపొందించేవిగానూ, సాధ్యమైనన్ని ఎక్కువ దేశాలకు సమ్మతిమయినవిగానూ వుండాలని కాంగ్రెస్ కార్యవర్గం నేటి వుదయం అంతర్జాతీయ వ్యవహారాలపై తీర్మానం చేసింది.

కార్యవర్గ సమావేశం ఈ వుదయం గంటన్నరసేపు జరిగింది. ఈ సమావేశంలో ఆమోదింపబడిన ఈ తీర్మానం దరిమిలాను అఖిలభారత కాంగ్రెసుసంఘం సమావేశంలో ప్రతిపాదించ బడుతుంది

ఈ తీర్మానంలో కార్యవర్గం శ్రీ హామర్ షెల్డ్ విషాద పరిస్థితులలో మరణించినందుకు తీవ్ర విచారాన్ని వెల్లడించింది. ఆయనమృతికి దారితీసిన పరిస్థితులగురించి ప్రజలకు అనుమానాలను తొలగించే నిమిత్తం ఒక అంతర్జాతీయ సంఘంద్వారా పూర్తి దర్యాప్తు జరగాలని కోరింది.

ప్రపంచంలో ప్రధాన సమస్యలు వినాశకరమూ, అపారమూ అయిన ఆపదను కొనితెచ్చే విధంగా కొనసాగుతూ వుండటం బహు ఆందోళనను కలిగిస్తున్న పనే అయితే ప్రపంచాన్ని ఎదుర్కొంటున్న కొన్ని ప్రబల సమస్యలను సమ్మతిపై పరిష్కరించుకొనటానికి పెద్దరాజ్యాలమధ్య జరుగుతున్న ప్రయత్నాలు కొనసాగి కార్యాన్ని కలిగిస్తున్న పనే తీర్మానం పేర్కొంటున్నది.

కాంగోలో సంఘర్షణకూ, అశాంతికీ కారణమైన విదేశీ కిరాయి సైనికులను పూర్తిగా తొలగించి, కాంగో సమైక్యత సుస్థిరమయేటట్లు చేసేటందుకు సమితి నిర్దేశించిన విధానాలను దృఢంగా ఆచరణలో పెట్టటం చాలా ముఖ్యమని ఈ తీర్మానం కోరుతున్నది

సిరియాలో ఇటీవలి పరిణామాలు అందోళన కలిగిస్తున్న వున్నవనీ, ఇవి పశ్చిమాసియాలో సంఘర్షణలకు దారితీయ వచ్చునని, అరబ్బుజాతి ఐకమత్యాన్ని భగ్నం చేయవచ్చునని కార్యవర్గం ఈ తీర్మానంలో వెల్లడించింది. సమస్యలను నిగ్రహంతో శాంతి యుతంగా పరిష్కరించుకోవాలని అన్యత్రుడు నాజర్ చేసిన ప్రకటనను ఈ సంఘం ప్రశంసించింది

అణ్వస్త్రాల పాటవ పరీక్షా ప్రయోగాలు తిరిగి ప్రారంభ మయినందుకు చింతిస్తూ, ఈ ప్రయోగాలు వెంటనే విరమింపబడాలని ఈ సంఘం కోరింది. ప్రపంచంలో శాంతిని సుస్థిరం చేసి, యుద్ధాలకు ఆస్కారం లేకుండా చేయాలంటే, సార్వత్రిక సంపూర్ణ నిరాయుధీకరణ సమస్యపై ప్రత్యేక శ్రద్ధ వహించటం అత్యావశ్యకమని కూడా సూచించింది.

రాష్ట్రపతినిధులతో గుల్జారీ సంఘ చర్చలు ప్రారంభం

సాంకేతిక విషయాలపై రెండున్నరగంటల గోష్ఠి

న్యూఢిల్లీ, అక్టోబరు 3:

కృష్ణా, గోదావరీ జలాలలో హెచ్చువాటా కావాలని వాదిస్తున్న అయిదు రాష్ట్రాల ప్రతినిధులతో గుల్జారీసంఘం నేడు సమిష్టి చర్చలు ప్రారంభించింది: ఈ సంఘం నేకరించిన సాంకేతిక విషయాలనుగురించి యీ చర్చలు సాగుతున్నాయి.

ఈ రాష్ట్రాలు: ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, మైసూర్, ఒరిస్సా ఈ అయిదుగురాష్ట్రాల తిరపున పబ్లిక్ వర్క్సు శాఖల కార్యదర్శులు, లేదా నీటివనరుల వ్యవహారాల సలహాదారులు, ప్రధాన ఇంజనీర్లు ఈ చర్చల్లో పాల్గొంటున్నారు.

నేటి సమావేశం రెండున్నర గంటల సేపు జరిగింది. ఈ చర్చలు యిటా ఒక వారంరోజులపాటు జరుగవచ్చునని భావిస్తున్నారు.

నేటి చర్చ ముఖ్యంగా సాంకేతిక విషయాలపై నడిచింది. గుల్జారీసంఘం ప్రతి రాష్ట్రంనుంచి సేకరించిన విషయాలనుగురించి యితర రాష్ట్రాలు తమ తమ అభిప్రాయాలను వ్యక్తపరచటానికి యిందులో సావకాశం ఉంటుందని తెలుస్తున్నది

కృష్ణా, గోదావరీజలాలకు సంబంధించిన వివిధ అంశాలపై గుల్జారీసంఘ సభ్యులు, రాష్ట్రప్రతినిధులు పరస్పరం ఒకరి అభిప్రాయాల వోకరు తెలుసుకుంటారనికూడా భావిస్తున్నారు.

ఈ సంఘం నవంబర్ ఆఖరుకు తన నివేదికను సమర్పించవలసి ఉంది.

రాష్ట్ర ప్రతినిధులతో జరుగుతున్న యీ చర్చలు ముగియటంతో నే గుల్జారీ సంఘం కృష్ణా, గోదావరీ నదులపై యిప్పుడున్న ప్రాజెక్టులను, ఆలోచనలోవున్న ప్రాజెక్టు స్థలాలను దర్శించనున్నట్లు తెలుస్తున్నది. ఆయా ప్రాజెక్టుల నీటి అవసరాలను పరిశీలించేందుకు గాను యీ సంఘం ప్రాజెక్టు స్థలాల పర్యటనకు తలపెట్టింది. తిరువాత గుల్జారీసంఘం తన సిఫార్సుల రచనకు పూనుకుంటుంది.

లక్ష్యసాధనకు తగిన వ్యూహరచన

ఎన్నికల ప్రణాళికతత్వాన్ని ముఖ్యంగాపరిశీలించాలని శ్రీ నెహ్రూహితవు

మధురై, అక్టోబరు 3:

భారతదేశానికి ఉజ్జ్వల భవిష్యత్తు వున్నదనీ, భారత పురోగమనాన్ని ఏవీ అడ్డగించజాలదనీ ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ నేడిక్కడ స్పష్టం చేశారు.

భారతదేశం విషయంలో నైరాశ్యభావం తన కెంతమాత్రం లేదని తమ గౌరవార్థం మధుర పురజనులు ఏర్పాటు చేసిన విందులో ప్రసంగిస్తూ ప్రధాని విశదం చేశారు.

ఏవో కొన్ని లోపాలు, వైఫల్యాలు ఉన్నప్పటికీ, ప్రపంచ దేశాల్లో భారతదేశం సమున్నతి స్థానాన్ని ఆక్రమించి వున్నదని ఆయన అన్నారు. మన దేశానికి గౌరవ మర్యాదలు ఉన్నాయంటూ యీ రోజున ప్రపంచంలో మనమాటకు విలువవున్నదంటే మన సైనిక పాటవము ఆర్థిక స్థోమతులు కారణంకాదనీ, సమదాత్తమైన భారతి విధానాలే అందుకు కారణమనీ శ్రీ నెహ్రూ పేర్కొన్నారు. ఆయన యింకా యిలా చెప్పారు:

"కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికను పరిశీలించటంకోసం అఖిలభారత కాంగ్రెస్ సంఘం మధురైలో సమావేశ మవుతున్నది. అందులో రహస్యమేమీలేదు. అయినప్పటికీ మూడవ ప్రణాళికమాదిరి యీ ఎన్నికల ప్రణాళికను కూడా జాగ్రత్తగా పరిశీలించవలసి ఉంది. 'ఇదిచేస్తాం' 'అదిచేస్తాం' అని ఏవో వాగ్దానాలయిచ్చి ఉన్నందువల కాకుండా అందులో అంతర్లీనంగా వున్న తత్వాన్ని లక్ష్యసాధనకు పన్నవలసిన వ్యూహాన్ని మనము ముఖ్యంగా పరిశీలించాలి

దారిద్ర్యాన్ని, బడుగుతనాన్ని విమర్శించటంకోసం భారతదేశం పోరాటం సాగిస్తున్నది. అయితే అందుకు ఒక వ్యూహాన్ని గురించి ఆలోచించకుండా భారీ ఎత్తున పోరాటం సాగించటం సాధ్యంకాదు.

తరువాతి జాతీయైక్యతనుగురించిముచ్చటిస్తూదానివల్ల యిప్పుడే ముంచుకొని వచ్చిన ప్రమాద మేమీ లేదని ప్రధాన మంత్రి చెప్పారు. అయితే ముందు విపత్తు రాగల సూచన లున్నాయి. మనము మెళుకువగా ఉండకపోతే మనల నవస్వాహా చేస్తాయి"అని ఆయన హెచ్చరించారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు దేశంలోని మొత్తం 14 భాషలను తెలుసుకుని ఉండాలని వివరణ సూచించి ఉన్నట్లు శ్రీ సంజీవరెడ్డి వేసిన ప్రస్తావనను ఉదాహరించి యిది కేవలం విపరీతమైన విషయమన్నారు. ప్రజలు మొత్తం 14 భాషలు నేర్చుకోకపోయి నప్పటికీ మన మంతా రెండు మూడు ప్రధానభాషలను ఎందుకు అభ్యసించరాదో తెలియటంలేదు అది ప్రజలు ఊహించటంలో కష్టమని అనుకోను' అన్నారు. ఇన్ని భాషలు నేర్చుకోవటంకంటే హృదయాన్ని కదలించే భాషను గ్రహించటం ముఖ్యమనీ, అంతేకాకుండా మన మాతృభాషను నేర్చుకుంటే మన సమస్యల్లో చాలా భాగం పరిష్కార మవుతాయనీ ఆయన సూచించారు. "దీనిని నేను కాంగ్రెసు అధ్యక్షునికి సూచిస్తున్నాను. కేవలం ఆయనకోసమని నా అభిప్రాయం కాదు. దీనిని ఆయన దేశంలో విస్తరింప చేయవచ్చునని నా ఉద్దేశ్యం" అన్నారు.

భారతదేశానికి భారతిప్రజలకు సేవ చేయటమే అన్నిటికంటే ప్రధాన విషయమని ప్రధాని నొక్కి చెప్పారు.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి, ప్రధానమంత్రి శ్రీ నెహ్రూలను సన్మానిస్తూ మధుర పురజనుల తరపున మొదట్లో ఒక స్వాగతప్రసంగాన్ని చదివారు

తమకు బరిసిన యీ సన్మానానికి కృతజ్ఞత తెలుపుతూ శ్రీ సంజీవరెడ్డి ఇంగ్లీషులోను, తమిళంలోను ముక్తసరిగా మాట్లాడారు.

మగాడి బానుండు, రేమ శీర్షక నిధిగల ఆంధ్రప్రదేశమందలి, గుంటూరు, కృష్ణా, తూర్పు మరియు పశ్చిమ గోదావరి జిల్లాలు, వర్షిదయా పొగాకుపండుకు అత్యుత్తమంగా తగినప్రదేశాలందువలన ఆంధ్రరాష్ట్రం బాహ్యంగా పొగాకు పండుకు ప్రధాన ముఖ్య కేంద్రస్థానమైయున్నది. ఇది, భారతదేశమందలి మొత్తం పొగాకుపండంలో 40% భారతదేశపు వర్షిదయా ఎగుమతి పొగాకు 90% పండించుచున్నది.

పొగాకు గాధ... 4



పనామా
మంచి సిగరెట్—
చివరిదమ్ముదాకా మందిది

బొంబాయి-57.
భారతదేశమందు
(ఇట్టి వర్తకమల్లో
గొప్ప జాతీయ సంస్థ)

GT 704 TLL
Greens Advt

రాష్ట్రంలో ఐదుగురు నిరాహారదీక్ష

హైదరాబాద్, అక్టోబరు 3

ప్రస్తుతం రాష్ట్రంలో ఐదుగురు నిరాహారదీక్షలు కొనసాగిస్తున్నారు.

వివిధప్రాంతాలకుచెందిన ఈ వ్యక్తులు తమ దీక్షలకు వివిధ కారణాలు వెల్లడించారు. వీరిలో ఆంధ్ర సర్వోదయకార్యకర్త శ్రీ సాధు సుబ్రహ్మణ్యం ఒకరు. నిజామాబాదు జిల్లాలోని ఒక గ్రామంలో 'ఆత్మశుద్ధి' కొరకు గాంధీజయంతినాటినుంచి ఉపవాస దీక్షను ప్రారంభించారు.

నాగర్‌కర్నూలులో ఒక వ్యక్తి సిన్నటినుంచి నిరాహారదీక్షను మొదలుపెట్టారు పట్టణం మధ్యలోవున్న కల్లుదుకాణాన్ని తీసివేయాలని ఆయన కోరుతున్నారు.

వరుణదేవుని కరుణాకటాక్షాలను అర్థిస్తూ అనంతపురం జిల్లాలోని రాయదుర్గంలో పంచాయతీసభ్యులొకరు నాలుగురోజుల్నుంచీ ఉపవాసంచేస్తున్నారు వరుణదేవుడు కరునికరించేవరకు దీక్షసాగుతుందట.

మరి ఇద్దరు మెదక్ జిల్లాలోని జోగిపేటలో దీక్ష, ప్రతిదీక్షలను ప్రారంభించారు. స్థానికప్రజలు కొందరు తనను బాధించినందుకు నిరసనగా సెప్టెంబరు 25 నుంచి ఒకరు నిరాహారదీక్ష పూనారు. మరొకరు ఈ దీక్ష అసందర్భమంటూ సెప్టెంబరు 30 నుంచి ప్రతిదీక్షను ప్రారంభించారు

మనహాస్యం.....

ఇదేవిటయ్యా ఇది ఎలర్జనుకి పార్టీ
టిక్కట్టులా వుంది రైలు టిక్కట్టు కే - రైలు టిక్కట్టు - ఇందుటుంది-చిన్న అట్టముక్క-
ఆఁ - అదీ -

వస్త్రత మర్మములు! ఇందు పట్టు, సెంట్లు, అగర బొత్తులు, పౌడ్రూలు, మైన పుస్తకములు, పన్నీరు యింకా ఎన్నో చేయువిధములుగలవు చెలరేపాలాభ్యర్థులతోరూ 2-25 దాంపత్యరహస్యాలు వివిధ చిత్రపటాలతో పోస్టేజితో 3-50

BALAJI AGENCY
BEAT NO 33, MADRAS-1

అమృతము

అబిడ్ సర్కిల్ వద్దకు అతి సమీపమున, గ్రాండ్ హోటల్ కు దగ్గర M C H నెం 4-1-250-బి స్ట్రీట్లు 129 బి గదులు; 2 గదులు, మరుగుదొడ్లు సౌంపులలో కప్పబడిన ఒక కూటము, ఒక స్టోరుగది, వంటయిల్లు స్నానము & మరుగుదొడ్డి మరియు ఈ హాలు దు ఫ్లోరింగుగల యిల్లుఅమ్మబడును ఎలక్ట్రిసిటీ, డ్రైనేజ & నీటివసతులు కలవు

వరిలేవ ఉదయము 8 గంటలనుండి 10 గంటలు & సాయంకాలము 4 గంటల నుండి 6 గంటలవరకు చూచగలరు, విశదములు లేఖద్వారా తీర్మానించుకొనవచ్చును

కస్టమ్స్ అండ్ సెంట్రల్ ఎక్సైజు కలక్టర్ ఆఫీసు, పాండిచ్చేరి-1.

నవరణ నోటీసు

పైఅడ్రసుతో DA-1880(2)/61 నెంబరుతో 25-9-61 తేదీ సోమవారం ఆంధ్రపత్రిక, 2 వ పేజీ, 3 వ కాలములో ప్రకటించియున్న ప్రకటనలో అమ్మకమునకున్న సరకుల వివరముల క్రింద 2 వ లాటు గడియారముల మొత్తము సుమారు 521 వీసులని పొరబాటు వ ప్రకటింపబడినదానిని "421" వీసులు అని సవరించి చదువుకొన గోరడమైనది

శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ

ఎస్ ఎస్ ఎల్ సి పాఠ్యగ్రంథములు అచ్చువేయుట

1963 పరీక్షలకు ఎస్ ఎస్ ఎల్ సి తెలుగు & సంస్కృతములలో పాఠ్యగ్రంథములను అచ్చువేయుటకు టెండర్లు కోరబడుచున్నవి టెండర్లను జతగా రిజిస్ట్రారు, శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ, తిరుపతివారికి పంపవలయునని కోరబడినది

వివరములో 1961 అక్టోబరు 30 సోమవారము సా॥ 3 గంటలలోగానగాని, దానికి ముందుగానగాని చేరునట్లుపంపుచూ, సీలు చేయబడినకవరుమీద ఎస్.ఎస్ ఎల్ సి తెలుగు/సంస్కృత పాఠ్యగ్రంథములను అచ్చువేయుటకు టెండర్లు" అని వ్రాయవలెను వాటిని అదేరోజు మధ్యాహ్నం 3-05 గంటలకు తెరువబడును. ఇతర వివరములకు మరుసటిరోజుదినము క్రాసిన 15 వ పైపోస్టేజుస్టాంపుగల (9" × 4") కవరు పంపి రిజిస్ట్రారువారికి దరఖాస్తు చేసినయెడల పొందవచ్చును.

ప్రకటన

1961 అక్టోబరు 20 వ తేదీనుండి సంటూరు వైద్యకళాశాలలో ప్రారంభమగు లేబరేటరీ అటెండెంట్ల కోర్సు ఒక సంవత్సరము శిక్షణ పొందుటకు కృష్ణా, గుంటూరు, నెల్లూరు జిల్లాలకు చెందిన అభ్యర్థులనుండి 1961 అక్టోబరు 15 వ తేదీ సాయంత్రము 4 గంటలవరకు దరఖాస్తులు కోరబడుచున్నవి ఒక రూపాయి మనియార్డరు ద్వారా గాని, స్వహస్తముగ కళాశాలకార్యాలయములో గాని చెల్లించి నిర్ణీతమైన దరఖాస్తు ఫారములు, తదితర వివరములను పొందవచ్చును

శిక్షణానంతరము ఉద్యోగులైన అభ్యర్థులు ప్రభుత్వ సంస్థలలో నియమింపబడినయెడల నెలకు 32-1-50 స్కేలులో జీతమన్నూ, తదితర బత్యములున్నూ ఇవ్వబడును ఉద్యోగము కు జూపు కాన్యతి ప్రభుత్వమునకు లేదు అభ్యర్థులు ఎస్ ఎస్ యల్ సి లేక దానికి సమానమైన పరీక్షకు కూర్చొనియుండవలయును (సం) టి కె రెడ్డి, ప్రిన్సిపాలు, గుంటూరు వైద్యకళాశాల
గుంటూరు, 25-9-61

మారుపేరు పంచాయితీ కొటేషన్స్ నోటీసు

పశ్చిమగోదావరిజిల్లా, తూర్పు పేట పంచాయితీ ఎరియాలోని సుంకళ వారపు సంత మార్కెట్టు స్థలములో ఇక్కడ 1 కి॥ మీ. 2500/- లు కి॥ మీ॥ కు ఒక మార్కెట్టు పెడ్డులు(3) తూడు నిర్మించుటకు గాను బిటమువారీగా కొటేషనులు పిలువబడినవి వానిని 16-10-61 తేదీ పొయంకాలం 4 గంటల వరకు స్వీకరింపబడును అదే తేదీ పొయంకాలము 4½ గంటలకు శ్రీ ఎగ్జిక్యూటివు ఆఫీసరువారిచేగాని, వారి అనుమతి పొందిన వారిచేగాని బహిరంగ కొటేషనుదార్ల సమక్షమున కొటేషనున్న తెరువబడును పదను కొటేషనులు పంచాయితీవారి అంగీకారమునకు లోబడి అర్హత యివ్వబడును

ప్రతి బిటమునకు 5% డిపాజిట్టుగట్టి క్రమముయిన రశీదు కొటేషనుకు జత పర్చవలెయెడల అంగీకరింపబడును. పదను పనులు విషయమై కొనలసిన ఎస్టిమేట్లు మరియు వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలిసికొనవచ్చును

(సం) టి రామకృష్ణారావు
28-9-61 | ఎగ్జిక్యూటివు ఆఫీసరు తూర్పు పేట పంచాయితీ

కావలెను

మా 'గ్రూపు కిస్థం' తరపున పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ లో అన్ని ప్రాంతాలలోనూ, కమీషనుపైనగాని జీతంపైనిగాని, పనిచేయుటకు ఏజంట్లు కావలెను అభ్యర్థులు కనీసం SSLC పరీక్ష పాసయి, మంచి జాగ్రాటిగలవారై వుండవలెను. మేనేజింగ్ పార్టనర్, వెంకటేశ్వర కమర్షియల్ సిండికేట్ విజయవాడ (పశ్చిమ గోదావరి జిల్లా)

శ్రీ ప్రభాకర రైసు మిల్లు,

కోలంక, కాకినాడ తాలూకా

46 HP క్రూడ్ ఆయిలుతో 2½ మిల్లర్లు రెండు 2½ కుర్చుకొను ఒకటి నెం 2 మిల్లరు ఒకటి నెం 4 మిల్లరు ఒకటి, పదిహేను బస్తాల పట్టే గోదాములు, 80 అడుగుల పట్టుబట్టు తయారగు కళ్లము వగైరాలతో 3 సంవత్సరాలు అద్దెకు యిచ్చుటకు తి 20-10-61 న॥ మరి॥ గం 1-30 కు సదరు మిల్లు వద్ద పాట జరుపబడును.

టి వి వి ఎస్ రాజు, ప్రెసిడెంటు

ANDHRA PRADESH PUBLIC SERVICE COMMISSION

Competitive Examination for recruitment to the Ministerial Services

మనియార్డరు ద్వారా రు 1/- చెల్లించి, లోగడ పరీక్షాపత్రములు, వ్యాసములకు, తర్జుమాలకు, జనరల్ నాలెడ్జికి, క్రిసిరైటింగుకు పొందండి The Director (Educational Promotion), Padmavathipuram, P. B 126, TIRUPUR ఎం ఓ రసీదు, స్వంత అడ్రసువ్రాసి 0-15 పైసలకై అంటించిన నిడుపాటి కవరు అతపర్చి ఉత్తరంవ్రాసి పై పరీక్షాపత్రములు పొందవచ్చును.

వేలము నోటీసు

నెల్లూరు జిల్లా, కావలి తాలూకా, చింతలపాలెం గ్రామ పంచాయితీ వృద్ధి క్షేత్రము సూపరింటెండెంటు 20-10-61 న తేదీ ఉ॥ 10 గంటలనుండి సా॥ 5 గంటల వరకు కావలి పశువుల అస్పత్రి వద్ద జరిగిన బహిరంగ వేలములో తక్కువ కరత్తి పంగోలువారి ఆవులు, ఎద్దులు, కోడెలు దిగుమతి చెయుటకు వేలము పాడబడుచున్నవి వాటి రూ 50/- (యాభై రూపాయలు) ధరావతు కట్టవలయును పాట లో పశువులను పొందినవారు వేలము ముగిసిన తేదీనుండి నెల రోజులు పైగా వెళ్లించి పశువులను తీసికొని వెళ్ళవలయును

ఇతర వేలము షరతులు, చింతలపాలెం ఫారం ఆఫీసువద్ద గాని, వేలము జరుగు సమయములో కావలి పశు వైద్యశాల నుండి గాని పొందవలెను.

ఒంగోలు ఆవులు : 11
ఎద్దులు : 2
ఆబోతు : 1

సూపరింటెండెంటు,
కవర్నమెంటు సైడ్ బ్రీడు ఫారం,
చింతలపాలెం పోస్టు, నెల్లూరుజిల్లా

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

హోం (రవాణా IV) శాఖ

మెమొరాండం నెం 2816
టి. ఆర్ IV/61-1/తేది 29-9-61

ప్రకటన

1960 మే 26 వ తేదీన ప్రకటించిన ఆంధ్రప్రదేశ్ గజెట్ 2 వ భాగం లోని 859, 860, 861, 862, 863, 864, 865 పేజీలలో ప్రకటించిన జి. ఓ. నెం. 2236, 2238, 2235, 2233, 2234 హోం (రవాణా-1) ల ప్రకారం రోడ్డు రవాణా పర్మిషను పథకాలను ప్రభుత్వం రద్దుపరిచింది. అట్టి పథకాలను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు 1961 సం॥ నెం. 275, 276, 292, 298, 384, 391, 407, 411, 425, 447, 485, 390, 414, 439, 640, 413 నెంబర్లు గల రిట్ పిటిషనులపై తీర్పునిస్తూ ప్రభుత్వం ఉత్తర్వు చెల్లరేదని ప్రకటించింది అయితే 1939 మోటారు వెహికిల్ చట్టంలోని సెక్షన్ 68 జి (2) ప్రకారం ప్రభుత్వం యీ పథకాలను అమలు జరుపవచ్చునని తమ తీర్పులో చెప్పారు.

2 వ పథకాల విషయంలో ప్రభుత్వం మళ్ళీ విచారణ చేయవలసిన నిర్ణయించింది కావున యీ పథకాలకు వ్యతిరేక అభిప్రాయాలు కలిగిన వ్యక్తులను ముఖ్యమంత్రి, హైదరాబాదులోని సెక్రటేరియట్ భవనంలోని ముఖ్యమంత్రి యాంలో 1961 అక్టోబరు 11 వ తేదీ సాయంత్రం 4 గంటలకు విచారణచేస్తారని యిందుమూలముగా ప్రకటించనైనది. తమ అభిప్రాయాలు తెల్పదలచిన వ్యక్తులు స్వయంగా గాని లేదా తమ ప్రతినిధిద్వారా గాని ఆ రోజు హాజరుకావలెను. స్వయంగా గాని, ప్రతినిధి గాని విచారణ రోజు హాజరుకానున్న యింత వరకూ వ్రాతమూలంగా పంపిన వాటిని విచారణ చేస్తారు. విచారణకై నిర్ణయించిన తేదీ రాష్ట్ర పరిస్థితులను బట్టి మార్చబడును.

(సం) వి రామేశ్వరరావు,
ప్రభుత్వ కార్యదర్శి



డేవిస్‌కప్పు తుదిపోటీలో కారన్, అమెరికా జట్టుల ఆట

క్రీడారంగం

దులీప్ ఫైనలుకు దక్షిణ మండలం జట్టు ఎన్నిక

హైదరాబాద్ ఆటగాళ్ళకు సానం

శుక్రవారం, అక్టోబరు 3 :

అక్టోబరు 20 వ తేదీ నుంచి బొంబాయిలో జరుగనున్న దులీప్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంటు ఫైనలులో పాల్గొనగల దక్షిణమండలం జట్టును కాకతీయంగా ఎన్నుకొన్నారు. ఇందులో హైదరాబాద్ ఆటగాళ్ళు జయసింహ, అబిద్ అలీ, వెంకటేష్‌లు కలరు. శ్రీ కృపాల్‌సింగ్ నాయకుడు.

ఆటగాళ్ళ వివరాలు :

కృపాల్ సింగ్ (కెప్టెన్), ఎన్ వి ఎస్. మణి, వి వి సూరి (ప్రభాకరరావు గోలీకాన్ బెల్జియంపై ముద్రాసు)

ఎస్ ఎల్. జయసింహ, అబిద్ అలీ, వెంకటేష్ (హైదరాబాద్)

కస్తూరిరంగన్, ఎస్ వజారత్ వి సుబ్రహ్మణ్యం (ప్రస్తుతం (మైసూర్) భాస్కర్ (కేరళ)

శ్రీ ఘులాం అహమ్మద్ మేనేజర్ గా వ్యవహరిస్తారు

పటేల్, జగన్నాథులను తదితరులు, గోలీకాన్, కళాబలను తీసుకొన్నారు

మెకెన్లీపై కృష్ణన్ విజయం

డేవిస్‌కప్ సెమిఫైనలు

చివరిమ్యాచి ఫలితం

న్యూఢిల్లీ, అక్టోబరు 3 : అమెరికా భారత్ డేవిస్‌కప్ అంతర్జాతీయ టెన్నిస్ పోటీలలో సెమిఫైనల్సులో చివరి (ఐదవ) మ్యాచీలో గరి విజయుడైన సెమిఫైనల్సుకు వచ్చిన శ్రీ కృష్ణన్, ఫైనల్సుకువచ్చిన అమెరికన్ శ్రీ మెకెన్లీపై 6-3, 4-6, 1-6, 6-3, 6-4 గేముల్లో ఓడించాడు

రెండు సింగిల్సులో భారత్ రెండు సింగిల్సూ, ఒక డబుల్స్ పోటీలో అమెరికా గెలవగా తరువాత సెమిఫైనల్సులో అమెరికా భారత్ పై 3-2 మ్యాచీలతో ఓడించి పట్టబడింది ఇక అంతిమ ఫైనల్ అమెరికా - ఇటలీలకు కొత్తగా అక్టోబరు 13, 14, 15 తేదీలలో జరుగనున్నది

కృష్ణన్ - మెకెన్లీ పోటీని ఉద్దేశించి ప్రముఖుడు డాక్టర్ రాధాకృష్ణన్ తెలించారు ఈ పోటీలు అంతర్జాతీయ అయిన రెండుజట్లవారికి పోటీలే అని పేర్కొన్నారు

మొదటి సింగిల్స్ పోటీ యాదవ్ డెవ జయ్‌దీప్ ముఖర్జీ, అమరిక్ జాక్సన్ మధ్య జరిగగా విజేతయిన కులపుగా 6-2, 6-3, 6-8 గేముల్లో గెలవగలిగాడు 75 నిముషాలపాటుసాగిన ఈ మ్యాచీలో రీడ్, ప్రముఖ ప్రముఖ ఆటగాడు కాలేపోయినప్పటికీ, దూరపు బంతులను కూడా సులభంగా తీసుకొని, కోరికోరి వాలీయింగ్ చేసి ముఖర్జీ బంతిని ఆటలకు కొట్టడమో, నెట్టులోకి కొట్టడమో చేయక తప్పని పరిస్థితి తెచ్చాడు

ముఖర్జీ ఎప్పుడో ఒకసారి స్మాషెస్ లోనో, హాఫింగ్ షాట్ లలోను విశేష ప్రజ్ఞ చూపాడు రీడ్ స్మాష్‌లనికి మరుగుకు కొరగాకపోయాడు.

ముఖర్జీ ఓటమితో అమెరికా అంతిమవిజయం రూఢి అయినా కృష్ణన్ మెకెన్లీ మ్యాచీని విలువ లేకపోయినా అది జరిగితీరాలని ప్రేక్షకులు పట్టుబట్టారు

కృష్ణన్‌కు పొంట్లో బాగుండలేదని అందుచేత ఆయన బదులు ప్రేమజిత్ లాల్ ఆడుతారని నిర్వాహకులు ప్రకటించేవరకు ప్రేక్షకులు పెద్దగా అల్లరిచేసి హూట్ (డ్రింక్ పీపాలు విసరివేయు వారం భించారు

ఇక పరిస్థితి కంట్రోలు తప్పి ప్రమాదం ఏర్పడేసరికి కృష్ణన్ మ్యాచీలో పాల్గొనడానికి తీర్మానించారు కలతగా వున్నా, మొదటి సెట్టులో పరాజయం, నిరుత్సాహంగా వున్నా పోరు కొనసాగి కార్యదక్షత చూపి 6-3 సెట్టులో మెకెన్లీని ఓడించి విజయం ఫిల్డ్‌లో ఇంతకో గొప్పటు కాలా కాలా అతడు అని చెప్పవచ్చు

ఉత్తరయుద్ధా బంతి ఎత్తి నిలుచోబోవు సర్వీస్, బంతి తోయవలసిన అద్భుత బం, ఎత్తుబంతికి గట్టి మెట్టికాయ, తిరుగుబంతికి గట్టి ఎత్తుదెబ్బ, అందులో లేని పట్టులకి కోణంలో బంతి తోయడం, పడిపోయింది ఎడమకు, ఎడమనుంచి కుడికి బంతిని కొట్టడంలో అద్భుతత్వ ప్రదర్శించి ప్రేక్షకులకు ఆశ్చర్యపరిచింది.

షటిల్ బాడ్మింటన్ : బొంబాయి విజయం

హైదరాబాదు, అక్టోబరు 3 దక్షిణ మండలం అంతర్విశ్వ విద్యాలయ షటిల్ బాడ్మింటన్ పోటీలలో బొంబాయి కాకతీయ పై 8-1 మ్యాచీలతో ఓడించింది

స్త్రీల పోటీలో బొంబాయి ఉస్మానియా 8-0 మ్యాచీలతో ఓడించింది బొంబాయి, అగ్రాలకు యిక్కడ బిరక రేపిన అఖిలభారత పైనల పోటీ జరుగనున్నది

కృష్ణా జిల్లాలో నేరాలు తగ్గుముఖం

రాత్రిపూట గట్టి కాపలా ఏర్పాట్లు. జిల్లా పోలీసు అధికారి వివరణ

విజయవాడ, అక్టోబరు 1 : కృష్ణా జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ ఎం ఇ రెడ్డి నేడిచ్చిన పత్రికా ప్రకటనలో ఈ ఏడాదిలో గడచిన తొమ్మిదినెలలలోను జిల్లాలో నేరాల సంఖ్య బాగా తగ్గుముఖం పట్టిందని చెప్పారు

హత్య, బాటీ, దొంగతనం, దాడి వగైరాలతో పాటు ఈ సంవత్సరం(1961) లో జిల్లాలో రిపోర్టు అయిన నేరాల సంఖ్య 7[illegible] కాగా 1960 లో రిపోర్టు అయినవాటి సంఖ్య 1121 గా వుందన్నారు వీటిలో 1961 లో శిక్షలుపడిన వాటి సంఖ్య 823 కాగా అ కంటే ఏడాది సంఖ్య 618 గా వుందన్నారు.

హత్యానేరాల సంఖ్య 1960 లో 54 కాగా 1961లో వీటి సంఖ్య 35 గా వుంది రాత్రి, పగలు జరిగిన దొంగతనాలు మూటికి 50 వంతులు తగ్గాయి ఇది గత ఏడాది 402 కాగా ఈ ఏడాది 245 గా వున్నాయి ఇలాగే మూటాలు దొంగతనాల సంఖ్యకూడా తగ్గింది ఇది 1960 లో 600 కాగా 1961 లో 477 గా వున్నాయి

త్వరలోనే రాత్రిపూట మరింత గట్టిగా పోలీసు కాపలా ఏర్పాటు చేయడం జరుగుతున్నట్టు శ్రీ రెడ్డి పేర్కొనలు వివరించారు

ఆంధ్ర విశ్వవిద్యాలయ స్నాతకోత్సవం

విశాఖపట్నం, అక్టోబరు 1 1961 సంవత్సరానికి ఆంధ్ర విశ్వవిద్యాలయ స్నాతకోత్సవం డిసెంబరు 9 వ తేదీ సాయంత్రం 5 గంటలకు జరుగనున్నదని విశ్వవిద్యాలయ అధ్యక్షులు నిర్ణయించారు దీనికి విశ్వవిద్యాలయాధ్యక్షులు అధ్యక్షత వహిస్తారు.

కాకినాడ పురపాలన తీరు

మంత్రి శ్రీ మందులకు స్థానిక ప్రతినిధుల విజ్ఞప్తి

(స్వ॥ యు॥ విలేఖరి)

కాకినాడ, సెప్టెంబరు 28 : స్థానిక స్వపరిపాలన మంత్రి శ్రీ మందులకు పరిపాలనాధికారాలు ఇక్కడకు కల్పిత సందర్భంలో కాకినాడ అక్కరాజు సుబ్బారావు కాకినాడ శ్రీయుతులు కస్తూరి సుబ్బారావు కోటబర్లి సత్యనారాయణ, పంకాయల శ్రీ రామమూర్తి పాలకమండలి అధ్యక్షులు కడిమూడి వెంకటరావు మంత్రిని కలుసుకొని కాకినాడ పురపాలక సంఘం దుస్థితిని వివరిస్తూ ఓ విజ్ఞప్తి సమర్పించి, దీనిలోని ప్రధానాంశాలపై ప్రభుత్వం తక్షణ దృష్టి సారించాలని కోరారు

చిరకాలంగా పురపాలనలో ప్రసిద్ధి చెందిన కాకినాడలో కొన్ని సంవత్సరాలుగా పురపాలన సరిగా జరగడం లేదని, పురపాలక సంఘం సూత్రాలను, గ్రూపులను నిలబెట్టి పాలకు పనులతో పురపాలక సంఘం పరువు పోగొట్టారు కొన్నిచోట్ల దుస్థితికి దారి తీసినట్లు వివరించారు

నగరంలో ఇటీవల చోటుచేసుకున్న పన్నుల చాలా బాధాకరంగా వున్నాయని, అభివృద్ధి కొన్ని సంవత్సరాలలో ప్రభుత్వం ఆమోదించిన పూర్తి కాలేదు కూడా ఉల్లంఘించారని కొందరు చెప్పుకున్నవి పన్నులను తప్పించుకో గలిగారని, పూర్తి స్వాధీనం చెప్పుకోలేక పోయి అయినవారికన్నారు, ఇళ్ళకు అడ్డదారి ఇచ్చుకున్న వారికంటే, స్వంతానికి గృహాలు పొందుకున్నవారు ఎక్కువ పన్నులకు తరి అయినవారని, చివరకు ఇది కోర్టు దావాకు దారితీసిందని వివరించారు

గెజెట్‌లో ప్రకటించిన "వాటరీ కర్మ-సైలాసు" వ్యాయ మూత్రి విరుద్ధంగా పున్నాయని, వీటిని చట్ట సమ్మతంగా పుంజేటట్టు పరిశీలించాలని కోరారు. కోడ్లి/పరిధిలో అధ్వాన్నంగా వుందని, దేవాలయం వీధిని సరిచేసి ఎన్ని కొట్లుకుమీరువరి దృష్టికి తెచ్చినా ఫలితం కనిపించలేదన్నారు, వీధి దీపస్తంభాలకు తెలుపు తరపడి కొన్నిచోట్ల బల్బులు లేకపోవడాన్ని గురించి చెయిర్మన్‌కు కమీషనర్ కు నివేదించినా ప్రయోజనం కనిపించ లేదన్నారు విద్యుద్దీపాలు పట్టుయిమాద ద్వంద్వ పరిపాలన కారణంగా నగరంలో విద్యుద్దీపాల స్థితి పంచాయితీ కరంగా లేదన్నారు

పారిశుద్ధ్యానికి సేకరించిన కాకినాడ నగరం నేడు మురికి గుంటలతోను, పెత్తిపుర్వలతోను నిండివుందని, పారిశుద్ధ్యం విషయమై ప్రత్యేక పథకం లేదన్నారు పురపాలక సంఘానికి చెందిన కారి పలాలను మునిసిపల్ కిట్టుందికి ఇవ్వకుండా కారికి కూడా పనిచేయకపోవడం జాలగు, ఎనిమిది అణాలకు అమ్ముకున్నారని, పరిసర ఇళ్ళ స్థలాల లేటు అద్దె, ఎనిమిదిరూపాయలు పోదని, ప్రజా సంస్థల నిర్మాణానికి, ప్రజోపయోగానికి కేటాయించిన స్థలాలను ఇలా చేసి పురపాలక సంఘానికి నష్టం తెస్తున్నారని ఆరోపించారు

పురపాలక అయ్య వ్యయాలకు సరిగా నిధులు కేటాయించి నిర్దిష్టమైన నివేదిక కరా లు చేసి నిమిత్తం స్వతంత్రంగా ఆడిటర్‌ను నియమించాలని ఈ పౌరజాయకులు మంత్రిని కోరారు.

అంతర్జాతీయ చలన చిత్రోత్సవం

వినోద పుపన్ను మినహాయింపు

న్యూఢిల్లీ, అక్టోబరు 3 అంతర్జాతీయ చలన చిత్రోత్సవం ఢిల్లీలో అక్టోబరు 27 నుంచి, ముద్రాసులో నవంబరు 7 నుంచి ప్రారంభం కానున్నది ఈ ఉత్సవంలో పాల్గొనే చిత్రాలమీద వినోదపు పన్ను రద్దు చేయబడింది

బొంబాయిలో మాదా నవంబరు 16 నించి జరిగే యీ ప్రదర్శనానికి వినోదపు పన్ను మినహాయించబడింది.

ఉపాధ్యాయులకు బహుమతులు

84 మందికి 5 వ తేదీన రాష్ట్రపతిచే ప్రదానం

న్యూఢిల్లీ, అక్టోబరు 1 : అక్టోబరు 5 వ తేదీ, మంగళవారంనాడు ఇదట ఒకప్రత్యేక వుత్సవంలో రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ 84 మంది ఉపాధ్యాయులకు జాతీయ బహుమతులు ప్రదానంచేస్తారు భారతదేశానికి ఎనలేని సేవచేసిన ఉపాధ్యాయులకు ఈ బహుమతులు లభ్యమవుతాయి

ఒక్కొక్కరికి ఒకప్రశంసాపత్రం, రు 500 రొక్కంలభించనున్నది ఇందులో 44 మంది ప్రాథమిక పాఠశాలలోపాధ్యాయులు 40 మంది సెకండరీ పాఠశాలలోపాధ్యాయులు వారిని భారతదేశంలోని అన్ని రాష్ట్రాలలోని పాఠశాలలనుండి, కేంద్రపరిపాలిత ప్రాంతాలలోని పాఠశాలలనుండి ఎన్నికచేశారు

ఈ పథకం 1958 లో ఏర్పాటు చేయబడింది ఇంతవరకు 174 మంది ఉపాధ్యాయులకు బహుమతు లిచ్చారు వారిలో 94 మంది ప్రాథమిక పాఠశాలలోపాధ్యాయులు, 80 మంది సెకండరీ పాఠశాలలోపాధ్యాలు

భారతదేశానికి ప్రశంసాపాత్రమైన సేవచేసినందుకు గౌరవించటానికి, సంఘంలో వారిహోదాను పెంచటానికి కేంద్ర విద్యామంత్రిత్వశాఖ ఉపాధ్యాయులకు జాతీయ బహుమతులిచ్చే పథకాన్ని ఏర్పాటు చేసింది ఉపాధ్యాయ వృత్తిలో కనీసం 20 ఏళ్ళు కృషిసల్పినవారికి ఈ బహుమతులు యివ్వబడతాయి.

మైసూరులో రైతు యువజన సమ్మేళనం

గాంధీ జయంతి సందర్భంగా ఏర్పాటు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

బెంగుళూరు, అక్టోబరు 2 గాంధీ జయంతి పర్వదినం సందర్భంగా నేడు మైసూరు రాష్ట్రంలోని రాజధాని నగరాలలో రైతు యువజన సంఘాలచే యువజన సమ్మేళనాలు నిర్వహింపబడుతున్నాయి ఈ కార్యాక్రమం జిల్లా స్థాయిలలో జరుగుతాయి

ఆధునిక శాస్త్ర వ్యవసాయ పద్ధతులను రైతు యువజనులకు బోధించి, ఉత్తమ పౌరులుగా వారిని తీర్చి దిద్దటమే ఈ సమ్మేళనాల ముఖ్యోద్దేశమని రాష్ట్ర ప్రణాళికాశాఖ ఉపమంత్రి, రైతు యువజన సంఘాధ్యక్షుడు అయిన శ్రీ హెచ్ సి లింగారెడ్డి పిల్లాడించారు

కిచ్చేడి సెంబరులో బెంగుళూరులో రాష్ట్ర రైతు యువజన సమ్మేళనం జరుగుతుంది 6 వేలమంది కార్యకర్తలు హాజరౌతారని, ఇతర రాష్ట్రాలనుంచే గాక, విదేశాలనుంచికూడా ప్రతినిధులు రావచ్చని తెలుస్తోంది

ఈ ఏడాదిలోగా గోవాకు స్వేచ్ఛ

ప్రభుత్వాన్ని తొందరపెట్టాలని అరుణా అసఫాలీ విజ్ఞప్తి

పాణజీ, అక్టోబరు 1 ఈ ఏడాదిలోగా గోవాను పోర్చుగీసు పాలన నుండి విడదీసి వేయటానికి కేంద్ర ప్రభుత్వాన్ని తొందర చేయవలసిందిగా గోవా విముక్తికి ఏర్పాటైన జాతీయోద్యమ సమితి అధ్యక్షురాలు, శ్రీమతి అరుణా అసఫాలీ భారతీయులకు విజ్ఞప్తి చేశారు

గోవా విముక్తి గోవా ప్రజలు మాత్రమే పోరాడాలని అనుకోవటం భావ్యంకాదని వారు తెల్పారు వారు తేడిపాట గోవా ముక్తి సమ్మేళనానికి ప్రారంభోపన్యాసం జరిపారు కేంద్ర ప్రభుత్వం గోవా విషయంలో ప్రజలకిచ్చిన హామీలను నిలబెట్టుకోవటానికి తగు చర్యలు తీసుకొనకపోతే ప్రజలే ముందంజ వేసి గోవా ప్రజలను సమాకరించాలని, భారతదేశంలోని పోర్చుగీసు వలసరాజ్యాన్ని అంతమొందించాలని వారు తెల్పారు.

నవంబరు 26 వ తేదీని 'గోవా విముక్తి దినోత్సవం'గా పాటించాలని జాతీయోద్యమ సమితి చేసిన అభ్యర్థనను ఆదరణలో పెట్టవలసిందిగా సమావేశం పాణజీ ప్రాంత ప్రజలకు విజ్ఞప్తి చేసింది పాణజీలో గోవా పుస్తకాల మిత్ర కోశాధికారిని ఏర్పాటు చేయటానికి కూడ సమావేశం నిర్ణయించింది

వరదలవల్ల రైతులకు ఆటంకం

పాట్నా, అక్టోబరు 2 యు పి అమృత్ సర్ మెయిల్, యు పి ఫిల్మ్ ఎక్స్‌ప్రెస్, డౌన్ అమృత్ సర్ మెయిల్, యు పి జనతా ఎక్స్‌ప్రెస్ అమ్మి అతివృష్టి, మాంఘీర్ జిల్లాలోని వాగులు / పొంగిపొంగుచు మెయిన్ లైను మీద కియాల్, ఝూఝూమధ్య నిలిచిపోయినట్లు ఇక్కడికి అందిన వర్తమానముద్వారా తెలుస్తున్నది

ఝూఝూ పాట్నాకు 110 మైళ్లలో వుంటుంది ఈ లైను ఎప్పుడు కరుగులు కాదో మూర్తు రైల్వేలోని దీఆపూర్ డివిజనల్ కార్యాలయంవారికి తెలియలేకుండా వున్నారు

ఈ లైన్లు నిలిచిపోయినందున ఇవాళ ఉదయం పాట్నాకు కలకత్తా పత్రికలు నిలిచాయి లేదు ఝూఝూ, కియాల్ లనుండి రైల్వే ఇంజనీర్లు మూర్తు సురమ్మతులో లోపాన్ని పరిశీలించుకు గండ్లుపడిన ప్రాంతానికి వెళ్ళారు. రత్నపూర్, కొరాల్‌పూర్, బందిపూర్ దగ్గర పెద్దగండ్లు పడ్డాయి రత్నపూర్ దగ్గర రైల్వే బండ్లు పట్టాలు మునిగిపోయింది ప్రయాణీకులకు కియాల్, ఝూఝూలనుండి ఆహారం పరఫరా చేశారు.

తూర్పు రెట్టింపు ధరలు

హైదరాబాద్

హైదరాబాద్, అక్టోబరు 3 : శ్రీ కొత్తూరు పీరయ్యగుప్త, ఉస్మానియా హైదరాబాదు

1	నవ్వబియ్యం	67/78
2	దొడ్డబియ్యం	55/57
3	అక్కులబియ్యం	56/61
4	సంబరు 19 బియ్యం	57/60
5	గొట్టి బియ్యం	50/52
6	నెం 24 బియ్యం	67/68
7	ఎస్ కె. 1 బియ్యం	65/67
8	కుమ్మ బియ్యం	60/61
9	కె 12 బియ్యం	64/65
10	ఢిల్లీ గోధుమ బియ్యం	61/61 50
11	తెల్ల జొన్నలు	35/39
12	దాప్తి జొన్నలు	29 50/35 50
13	పచ్చ జొన్నలు	26 50/28 50
14	నువ్వు	114/117
15	కందులు	41/45
16	ఎర్ర కందులు	36/37
17	పెసలు	35/37 50
18	మినుములు	47/49 50
19	అలసలు	
20	శనగలు	41/47
21	ఉలవలు	32/33
22	తెల్లముక్క	25/38
23	మిరప	8 132
24	పింటుండు	70 105
25	ఉల్లిగడ్డ	44/46
26	గోధుమలు	55/59
27	ఎర్ర గోధుమలు	50 00
28	మక్క గోధుమలు	59/60
29	కుమ్మలు	41/44
30	నువ్వులు	100/111
31	ఖరాతి పలుకు చిన్నది	75/82
32	ఖరాతి నువ్వు పెద్దది	114/115
33	ఆముదాలు	66
34	పత్తి గింజలు	29/33
35	మూన	19 50
36	పెద్ద కందినవ్వు	58/60
37	చిన్న కందినవ్వు	[illegible]/53
38	పెసరనవ్వు	72/75
39	ఆవ నవ్వు	53/54
40	నీలి ఆవ నవ్వు	47/53
41	మిరనవ్వు	49/51
42	ఇంగు నవ్వు	40/41
43	ధనియాలు	62/66
44	ఖరాతికాయ	35/46

బంగారు మార్కెట్

హైదరాబాద్, అక్టోబరు 3 పసుపులాల రామవులుగారి చంద్రయ్య వెండి బంగారం వర్తకులు, సిద్ధియాంబజార్, హైదరాబాదు, పోస్ట్ నంబరు 4890

1 బంగారం	145 00
2 ఆభరణ బంగారం	145 25
3 వెండి	96 00
4 వెండి 100 తులాలు	238 00
5 వెండి విల్లర్ తులం	2 40

మద్రాసు

శుక్రవారం, అక్టోబరు 3 :

నవరత్నం (8 గ్రాములు)	రు. 98 00
మైసూరు బంగారం (10 గ్రాములు)	రు. 127 25
మూసా బంగారం 10 (గ్రాములు)	రు. 124 75
వెండి దిమ్మలు రెడ్డి (1 కిలో గ్రాం)	రు 209 00
వెండి విల్లర్ ధర (10 గ్రాములు)	రు. 2 15
వేరుశెనగ నూనె (100 కిలోగ్రాములు)	
మద్రాసు గిడ్డంగివద్ద విల్లరగా ఎక్స్ వెల్లర్ 3 యస్ యం ఎ కడి	రు. 173 60

కాంగ్రెస్ అధ్యక్షునికి మదురలో మనస్వాగతం

మంగళవాద్యాలతో, జానపదనృత్యాలతో నాలుగుమైళ్ల పొడవున ఊరేగింపు

మధుర, అక్టోబరు 2.

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నీలం సంజీవ రెడ్డి నేటి సాయంత్రం ప్రత్యేక రైలులో ఇక్కడకు వచ్చారు. స్టేషనువద్ద ముఖ్యమంత్రి శ్రీ కామరాజ నాడారు, తమిళనాడు కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ అలగేశన్, తదితర ప్రముఖులు స్వాగతమిచ్చారు. రైలుస్టేషనులోకి వస్తూండగనే జనం జయజయ ధ్వానాలుగావించారు. శ్రీ సంజీవ రెడ్డిని పలువురు పూలమాలాలంకృతుల గావించారు

స్టేషను వెలుపలకు రాగానే అలంకరించబడిన ఎడ్లబండిలో ఊరేగింపుతో స్వాగతం పలికారు. తరువాత టాపు లేని కారులో నాలుగుమైళ్లు పొడవునా ఊరేగింపు సాగింది కారుకు ముందు జానపదనృత్య విద్వాంసులు, జానపద నర్తకులు తమ నృత్యగాన కళానైపుణ్యం ప్రదర్శిస్తూ స్వాగతమిచ్చారు. దారిపొడవునా పూచిన ప్రజలు కాంగ్రెసు అధ్యక్షునికి కేరింతలు పలికారు శ్రీ సంజీవరెడ్డి వెంట ప్రత్యేక రైలులో కాంగ్రెసు కార్యకర్తలు కూడా వచ్చారు.

అంతకుముందు శ్రీ సంజీవరెడ్డి కారు లోకి ఎక్కి నేరుగా సభకు వేదికకు మధ్యాహ్నం మూడయింది ఆంతరంగిక కార్యాలయంలో శ్రీ భక్తవత్సలం స్వాగతమిచ్చారు తిండి గట్టుకుంటి మధురవరకు జారిపోడవునా పేపర్లలో జనం శ్రీ సంజీవరెడ్డి దర్శనం కోసం ఎగబడ్డారు

మధురస్టేషనువద్ద జనం గుంపులు గుంపులుగా కాంగ్రెసు అధ్యక్షునికి కేకలు వేసిపుచ్చారు కాంగ్రెసు స్వర్ణోత్సవసభలు ప్లాట్ ఫారానికి, ఊరేగింపుమార్గానికి, ఇరువైపుల వారులు దీర్ఘమంచుని జనాన్ని అదుపులో పుంచారు ఊరేగింపు 6-15 కు ప్రారంభమైంది మార్గమంతటా పతాకాలతో అలంకరించబడింది ఏనుగు అలో అలంకరించబడిన ఒంటెలతో, ఊరేగింపు కనులపండువుగా తోచింది సుమారు మూడుగంటలసేపు ఊరేగింపు సాగింది. వైపు వంకెన పదిహేను ఊరేగింపు ఆగిపోయింది అక్కడ నుంచి శ్రీ సంజీవరెడ్డి ప్రముఖ కాంగ్రెసు నాయకులు శ్రీయస్ యం ఆర్ సుబ్బరామన్ ఇంటికెళ్లారు. అక్కడే శ్రీ సంజీవరెడ్డికి బసఏర్పాటు చేశారు

సమావేశ ఏర్పాట్లు పూర్తి

అఖిల భారత కాంగ్రెసు సంఘ సమావేశాలకు సర్వసన్నాహాలు పూర్తిచేశారు కాంగ్రెసు నాయకులు, ఎ ఐ సి సి సభ్యులు, కాంగ్రెసు కార్యకర్తలు, పరిసరాలనుంచి జనం, నగరంలోకి చేరుకుంటున్నారు శ్రీ నెహ్రూ తదితర నాయకులు రేపుపస్తారు సుమారు 25 వేలమంది కూర్చునే కొరకుండుండగల విశాలమైన పందిరికి పనివారు రాత్రి పొద్దు పోయేవరకు తుది మెరుగులు దిద్దుతూనే వున్నారు

ఈ ఎ ఐ సి సి. సమావేశంలో ఎన్నికల ప్రణాళికకు తుదిరూపం ఇవ్వడం ప్రధాన కార్యక్రమం ఆ ప్రణాళికలో ఏ అంశాలు వుండవలసినదీ కాకినాడ సమావేశంలో నే ఆమోదించబడింది కార్యవర్గం తయారుచేసిన ముసాయిదా ఎన్నికల ప్రణాళిక ఇప్పుడు ఎ ఐ సి సి ఆమోదం పొందవలసి వుంటుంది. కార్యవర్గం రేపు తిరిగి సమావేశమై దర్శనీయాంశాల తుది జాబితా రూపొందిస్తుంది ఇతర అధికార, అనధికార, తీర్మానాలు, వ్యవహారాలు మరా పరిశీలిస్తుంది. అంతర్జాతీయ పరిస్థితిపై అధికార తీర్మానం ప్రతిపాదించే అవకాశం వున్నట్లు శ్రీ సంజీవరెడ్డి సూచించారు

కాకినాడ లో అనధికార తీర్మానాలకు నోటీసు ఇవ్వబడింది వీటిల్లో చాలాభాగం ఎన్నికల ప్రణాళికకు సంబంధించినవి ఇవి త్రోసివేయబడక్కు అయితే ఎ ఐ సి సి సమావేశాలు దర్శించేటప్పుడు సభ్యులు స్వేచ్ఛగా తమ దృక్పథాలు వివరించి వాదించవచ్చు

అలయాలు, మసీదులలో రాజకీయ ప్రచారాలకై ఎట్టి కార్యకలాపాలు జరుగకుండా నిషేధం విధించాలన్న అనధికార తీర్మానం ఒకటి చర్చకు రావచ్చు సురణశక్తి రద్దుచేయాలని కోరే మరో తీర్మానం కూడా వున్నది

స్మారకచిహ్నం ఆవిష్కరణ

స్వాతంత్ర్య పోరాటంలో అసువులు బాసిన యోధుల స్మారకార్థం నెల్లిపేట వద్ద అడుగుల ఎత్తుగల స్తంభాన్ని ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ నేటి రాత్రి ఆవిష్కరించారు. పురపాలక సంఘం రు 10 వేల ఖర్చుతో దీన్ని ప్రతిష్ఠించింది

మైసూర్ కాంగ్రెస్ ప్రచార పత్రిక 'కాంగ్రెస్ సందేశ్'

బెంగుళూరు, అక్టోబరు 2 మైసూర్ ప్రదేశ్ కాంగ్రెసు ప్రచారానికి ప్రభుత్వం నడిపే 'కాంగ్రెసు సందేశ్' వార పత్రికకు కాంగ్రెసు అధ్యక్షుడు, శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రారంభోత్సవం జరిపారు ఈ పత్రిక కాంగ్రెసు వ్యవహారాలకు ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించగలదని ఆశిస్తున్నామని వారు చెప్పారు కాంగ్రెసు తన కార్యక్రమాల ప్రచారానికి దేశంలోని ప్రముఖ దినపత్రికలపైనే ఆధారపడిందని, ఏకాకి కాకా ఈ పత్రికకూడా దినపత్రికగా రూపొందుతుందని వారు తెల్పారు

ఈ వారపత్రికను దినపత్రికగా మార్చటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని, అవి అనుకూలంగా ఫలిస్తాయని పుర్తివారికి అధ్యక్షుడు వివరించిన శ్రీ నిజలింగప్ప వెల్లడిచేశారు సభా ప్రారంభంలో సమితి కార్యనిర్వాహక కార్యదర్శి, శ్రీ రామకృష్ణ పరిషత్తులకు స్వాగతం చెప్పారు. ప్రధాని, శ్రీ నెహ్రూ, శ్రీ ఎస్ కె పాటిల్, శ్రీ బి వి దేవరాజ్, డాక్టర్ వి. వి. శేషగిరి, శ్రీ కుఫీక్ మహ్మద్ ఇబ్రహాం, శ్రీ కటూల్ల కుళ్ళి సంజీవరాలు సంపాదకులు

శ్రీశైల జీర్ణోద్ధరణ నిధి

ఉదారంగా విరాళాలు ఇచ్చి నిధి సేకరణను జయప్రదంచేయండి

శ్రీశైలం జగద్విఖ్యాతమైన దివ్యక్షేత్రం ఈ పుణ్యక్షేత్రం శక్తికోటికి ఇంకా బాగా అందుబాటులోకి రావాలన్నా, భక్తులు తదితరులు ఏటికి ఏడాది దీన్ని సందర్శించేభాగ్యం కావాలన్నా ఈ మహాక్షేత్రంలో అనేక పొరకార్యాలు, పనులు ఏర్పడవలసిన అవసరం ఎంతైనా వున్నది. కనీసం 12 లక్షల రూపాయలైనా వుంటేనే గాని ఈ పని నేరవేరదని భావించి ప్రభుత్వం ప్రత్యేక సంతు నియామకం ద్వారా శ్రీశైల మల్లికార్జున స్వామి పునరుద్ధరణ కార్యక్రమానికి ఉద్యమించింది పరమపవిత్రమైన ఈ మహాక్షేత్ర జీర్ణోద్ధరణకై జరుగుతున్న నిధి సేకరణ కృషిని విశదరణ కలుగైన పిన్నలు, పెద్దలు, భక్తులు, సంస్థలు, యథాశక్తి విరాళాలు ఇచ్చి జయప్రదం చేయవలసిందని 'ఆంధ్రపత్రిక' విజ్ఞప్తి చేస్తున్నది.

నేటి విరాళాలు

మద్రాసు, అక్టోబరు 3 శ్రీశైల భ్రమరాంబామల్లికార్జునస్వామి పునరుద్ధరణ నిధికి నేడు ఆంధ్ర పత్రిక కార్యాలయానికి చేరిన విరాళాలు

శ్రీకారుణంతో విరాళాలు

శ్రీకారుణములో 28 9-61 న శ్రీ కోదండరామస్వామివారి ఆలయములో జరిగిన మహాసభలో దేవాదాయ ధర్మాదాయముల కమీషనరు శ్రీ పెద్ది లక్ష్మయ్యగారు శ్రీశైల మల్లికార్జున స్వామివారి ఆలయ జీర్ణోద్ధరణమునకు విరాళములయివ్వ ప్రార్థించగా తత్రిది వారు యిచ్చిన 921-78 లకు విరాళములు విడిగాలు అంతేకాకుండ శ్రీ పేర్ల రామారావుగారు స్వామివారి ఆలయంలో పెట్టేందుకు రజతగిరిగానున 400 తులముల బిందిని సమర్పించుకున్నారు

[వసూలుచేసినవారు శ్రీ ఎస్ ఆచార్య]

చెక్కుద్వారా:

ఇప్పిలి వేంకటరామయ్య అరసవల్లి	25-00
పేర్ల సాంబమూర్తి శ్రీకాకుళం	216-00
పరిత సంజీవరావు అండి పరాటం ఆంజనేయులు	116-00
డాక్టర్ బలిజేపల్లి లక్ష్మీకాంత శాస్త్రి	116-00
శ్రీమతి మైగాపు రాజేశ్వరమ్మ	58-00
ఒక భక్తురాలు	5-00
తిమ్మరాజు వేంకటేశ్వరరావు	25-00
బరాటం రామయ్య అండ్ బ్రదర్సు	10-00
బరాటం వెంకటరమణయ్య సెట్టి	10-00
పార్కుంది శ్రీనివాసరావు	10-00
గుడ్ల బాపయ్య	5-00
బరాటం సూర్యనారాయణ	10-00
అడిక్కి వెంకట్రావు	
హనుమంతరావు	25-00
కూర్మాపు పరసింహం, నాగేశ్వరస్టూడియో	5-00
తమ్మ సూర్యనారాయణ	10-00
జంధ్యాల సుబ్బారావు	5-00
కరకలపల గురుమూర్తి	5-00
చింతకింద రాజేశ్వరరావు	10-00
ఒక భక్తుడు	1-00
శ్రీ కల్లాప చంద్రశేఖరరావు	10-00
బుచ్చిరాజారెడ్డి	1-06
శిల్లా నారాయణ	10-00
శ్రీమతి కర్నేపల్లి సుందరమ్మ	1-00
,, భక్తుడు	1-00
శ్రీ లం శ్రీనారాయణ నాయ్య	5-00
బరాటం మాణ్యారావు	1-00
పోసేన మల్లేశ్వరరావు	3-00
బరాటం జనార్దనరావు	1-00
భక్తరాండ్రు (ఇద్దరు)	2-00
అంధవరపు వెంకటముత్యాలు	10-00
సుంకర అప్పారావు	1-00
తిమ్మ దరగయ్య	2-00
టి రామదాసు	1-00
శ్రీమతి కొల్లంకి పరసాయమ్మ	1-00
లక్ష్మమ్మ	1-00
శ్రీ బరాటం నారాయణ	1-00
శ్రీమతి యద్దనపూడి విజయలక్ష్మి	1-00
పొన్నాడ పరసమ్మ	2-00
శ్రీ పర్వతరావు సూర్యనారాయణమూర్తి	2-06
నడ్ల చిన్న విశ్వనాథం	3-00
అమ్మల విశ్వనాథభాగవతారు	10-00
శ్రీమతి బరాటం ముత్యాలమ్మ	2-00
బరాటం లక్ష్మీనరసింహం పన్ను	5-00
శ్రీ కోసం శ్రీరామమూర్తి	5-00
గంగేపల్లి సూర్యనారాయణ	1-06
ఒక భక్తురాలు	1-00
శ్రీ పాహుకారు జానకిరాం	1-00
శ్రీమతి బరాటం మాణ్యమ్మ	5 00
ఒక భక్తురాలు	1-00
శ్రీ కాపుబత్తుల సత్యం	1-00
శ్రీ పొందరి వెంకటరమణ	1-00
శ్రీమతి కె రేవమ్మ	2 00
శ్రీ పోతుల లక్ష్మీనరసమ్మ	3 00
శ్రీ దేవరపెట్టి వెంకట సూర్యనారాయణ	10 50
ఒక భక్తురాలు	1-00
శ్రీమతి కోసం అన్నపూర్ణమ్మ	3-00
శ్రీమతి శ్రీపాద పరహాలమ్మ	1-00
శ్రీమతి బరాటం పద్మావతమ్మ	5-00
శ్రీ కనిశి రామమూర్తి	1-00
శ్రీ ఆంధవరపు జానకిరాం బాబయ్య	5-00
శ్రీ కోరాడ కృష్ణమూర్తి	2-00
శ్రీ చోడిపల్లి రాములు	5-00
శ్రీ ఉట్ల రామమూర్తి	1-00
శ్రీమతి అగ్రపు గంగమ్మ	1-03
శ్రీ వైశ్యరాజు శ్రీరామరాజు	2-00
శ్రీమతి గండిబిల్లు నీలమ్మ	1-00
ఒక భక్తుడు జేబులో ఉన్న మంతయా	4-25
శ్రీ గంజా రాజమ్మగారు	1-00
భక్తులు 4 గురు	4-00
శ్రీ మంచికుట్ల పరసింహమూర్తి	1-00
శ్రీమతి చిట్టిబోలన పరమాయమ్మ	1 00
శ్రీమతి కపిలగ్రామ పూయమ్మ	1-00
పల్లా కృష్ణారావు	5-00
ఒక భక్తుడు	1-00
శ్రీమతి లోకనాథం అమ్మడు	1-00
ఒక భక్తురాలు	1-00
శ్రీమతి కందుమూరి గజపతిరాజమ్మ	1-00
ఒక భక్తుడు	1-00
అంధవరపు వెంకటి	5-00
శ్రీమతి గెంబలి వెంకటరత్నమ్మ	5-00
పారకల వెంకటప్పడు	10-00
టి నీలాద్రిరావు	5-00
శ్రీమతి రాంబాయమ్మ	2-00
,, టి సరోజనమ్మ	2-00
,, పి దమయంతిమ్మ	5-00
సుద్దు పైడయ్యనాయుడు	1-00
శ్రీమతి మూపా హేమలతిమ్మ	5-00
శివ్వాని కోటీశ్వరరావు	1-00
ఒక భక్తురాలు	1-00
ఉలుసుండం నీలయ్య	1-00
దేవరపెట్టి సూర్యనారాయణ	1-00
గరిమెళ్ళ రామమూర్తి	1-00
దేవర్ల లక్ష్మన్న	1-00
ఒక భక్తురాలు	1-00
శ్రీమతి బుగతి దుర్గాంబ	3-00
లక్కరాజు అప్పలనాయి	1-01
శ్రీ నాపద సూర్యనారాయణ	5 00
శ్రీమతి పరిత పరస్వతమ్మ	1-00
,, పి రాఘవమ్మ	2-00
,, పరిత పర్వతనారాయణమ్మ	1-00
,, పట్నాల మాణిక్యమ్మ	10-00
ముగ్గురుభక్తులు రాండ్రు కలసి తలా	1-00
శ్రీ చల్లా పరసింహం	10-00
మారిశెట్ట సుందరరావు పర్వ్	
ముంలోపడ్డ కౌసల్య	10-31
శ్రీ పి లక్ష్మణశర్మ	1-00
ఒక భక్తుడు	2-00
లంక సుబ్బారావిపాత్రుడు, పరసిపట్నం	10-00
పి ముత్యాలు (టీచర్) విలక్షణుడు పాలెం	10-00
పెంపరి సీతారామయ్య, మెడికల్ హాల్, చోడవరం	5-00
యం జనార్దనరావు, ఏలూరు	5-58
ఎస్ పి ఎలిమెంటరిస్కూలు విద్యార్థులు (చెర్లోపల్లి)	3 50
పి హనుమంతరావు (టీచర్)	1-00
గబ్బిట శంకరయ్య, విజయవాడ	3-00
డి విశ్వనాథం (టీచర్) కాకినాడ	2-00
ఎ కృష్ణమూర్తి, ముల్కాపూరు	2-00
ఎం సుందరరావు, కందికుప్ప	1-00
పి సత్యం, కందికుప్ప	1-00
పి వేణుగోపాలరాజు నరసాపురం	1-00
ఎస్ పి కె శాస్త్రి, కాకినాడ	1-05
పి నాగభూషణం, తెనాలి	1-75
టి ఎస్ ఎల్ నరశింహారావు, ముల కలపేట కాలనీ- హైదరాబాద్, పి పి సుబ్బారెడ్డి, ఎ ర్రగుంట్ల పి వి సుబ్బయ్యశెట్టి, పులి వెంటలక్ష్మి యమ్మ పర్వేశ్వరరావు, పెద్ద మర్లక శ్రీమతి మొట్టేపల్లి సుబ్బమ్మ, పాగి చెల్లాయమ్మ, గొట్టిముక్కల సుందరమ్మ, కొప్పాక విజయలక్ష్మి, (చిన్న రమణయ్యపేట) (తలా రు 1)	
నేడు మనియార్డర్లద్వారా అందినమొత్తం:	383-57
వివరాలు రేపు ప్రకటింపబడును	
నేటి మొత్తం	1361-23
పాత మొత్తం	53,513-91
వెరశి	54,875-14

కటాంగాలో యుద్ధవిరమణకు కిరాయిసేనల అవరోధం

వెంటనే వాటిని వెళ్లగొట్టాలని ఖోంబేకి మళ్లీ సమితి హెచ్చరిక

అమెరికా టాంకర్ నౌకలో ప్రేలుడు

నౌకి నష్టం

జాక్సన్‌విల్లీ (ఫ్లారిడా), అక్టోబరు 3 అమెరికన్ టంకరుంగ్ నౌక "హెగ్ మూరివరి" ఇంజిన్ గదిలో నిన్న పెద్ద ప్రేలుడు సంభవించింది అందులో ఉన్న 4 గురు సిబ్బందికాకను వదలేసి పెట్రోలు నౌకా అనే మరో టాంకరులోకి వచ్చారు ఈ ప్రేలుడు వల్ల ఒకేఒకరికి గాయాలు తగిలాయి ఎవరూ చనిపోలేదు ఆ నౌకలో మొత్తం 35 మంది ఉన్నారట ప్రేలుడు జరగగానే 4 గురు మిగతా తోటివారందరూ ఇవతలికి వచ్చారు. నౌకను తిరిగి పడిపోకుండా ప్రయత్నించి లాభంలేకపోగా ఆ కలాసురు నౌకను వదిలివచ్చారు

సమితిలో తిరిగి సభ్యత్వానికి సిరియా కృషి: స్లిమ్‌కు లేఖ

యువతులు సయితం కుబ్ జారీ వ్యతిరేక పోరాటంలో పాల్గొన్నట్లు నాసర్ వెల్లడి

ఐక్యరాజ్యసమితి, (న్యూయార్క్), అక్టోబర్ 3: ఐక్యరాజ్యసమితి సభ్యత్వానికి అర్జీ దాఖలు చెయ్యకపోయినప్పటికీ, తిరిగి సమితిలో స్థానానికి కాకు అర్హులమని తెలియజెప్పేందుకు సిరియా విన్న తొలి దరఖాస్తు కొన్నది.

ఐక్యరాజ్యసమితి సిద్ధాంతాలకు తన ప్రభుత్వం తు చ తప్పకుండా పాటించనందని తెలియజెప్పుతూ సిరియా ప్రధాని, విదేశాంగమంత్రి డాక్టర్ కుజ్ జారీ సమితి శాశ్వత ప్రతినిధి వద్దకు అధ్యక్షుడు శ్రీ స్లిమ్ (టునీషియా)కు ఒక లేఖ పంపారు

సమితి సభ్యత్వాన్ని అభ్యర్థించే రాజ్యాలు ముందు శాంతిమైన హామీని విధిగా యివ్వవలసి వుంటుంది

న్యాయమూ, శాంతిస్థాపన లక్ష్యాల ఆధారంగా విదేశాలతో సంబంధాలు నెరపుకోవడమే సిరియా లక్ష్యమని కూడా డాక్టర్ కుజ్ జారీ విశదపరిచారు

పెకింగ్‌లోని కైరో రాయబారి కొత్త పైఖరి

దమాస్కస్, అక్టోబరు 3: పెకింగ్‌లోని సంయుక్త అరబ్ రిపబ్లిక్ రాయబారి శ్రీ అలాపాడ్డి కటారాజీ తాను సిరియా విజ్ఞప్తాన్ని బలపరుస్తున్నట్లు నిన్న నిన్నకడ తెలియపర్చింది

సిరియా జాతీయుడైన శ్రీ కటారాజీ తాను సిరియా ప్రభుత్వంక్రింద పని చెయ్యదలచినట్లు ఇప్పటి విదేశాంగశాఖ కేబుల్ పంపారు.

ఈజిప్షియన్‌ల తరలింపు

సిరియాలోని ఈజిప్షియనులను స్వదేశానికి తరలించివేయడం ప్రారంభమైనట్లు దమాస్కస్ రేడియో నిన్న ప్రకటించింది.

జరిగిన పొరబాట్లు: నాసర్ ఒప్పుకోలు

కైరో, అక్టోబరు 3 కైరోనిర్వహించిన విద్యాలయం అరబ్ యూదివిద్యార్థులపాల్గొన్న ఒక పెద్ద సమావేశంలో సంయుక్త అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు శ్రీ నాసర్ ప్రసంగిస్తూ ఈజిప్టు, సిరియాల ఏకీకరణ విషయంలో తన్ని తప్పిదాలు జరిగినమాట నిజమేనన్నారు ఈ విషయం తాను ఒప్పుకోక తప్పదంటూ, ఏకీకరణతో అరబ్ జాతీయత ఉద్యమం ముగిసినట్లు తాను భావించామన్నారు

సంయుక్త అరబ్ రిపబ్లిక్ అవతరణ విషయంలో అధికారానికై కుమ్ములాట జరిగిందన్నారు

సిరియా తిరుగుబాటు తీవ్ర సంక్షోభంగా మారవచ్చునంటూ, అరబ్ రాజ్యాలలో విద్రోహకార చర్యలు అంతమొందడానికి కొంత కాలమైనా పట్టవచ్చునన్నారు

సిరియా కొత్తప్రభుత్వాన్ని గుర్తించిన రాజ్యాల పైఖరిని శ్రీ నాసర్ ఖండించారు.

సిరియాలో నేటికీ కొత్త ప్రభుత్వం పై తిరుగుబాటు జరుగుతున్నదని శ్రీ నాసర్ తెలియజేశారు.

దమాస్కస్, అలెప్పో, హర్ ఎత్ జార్‌లలో గత గురువారం నుంచి తీవ్ర సంఘర్షణలు జరుగుతున్నవనీ, యువకులు సంవత్సరం క్రితం నుంచి జరుగుతున్న పోరాటంలో పాల్గొంటున్నారని వర్ణించారు.

అరబ్ సమైక్యతకు, అరబ్ జాతీయతకు కృషి చేస్తున్నట్లు దమాస్కస్‌లోని పాత్రికేయులు ప్రకటించిన వాదనలను శ్రీ నాసర్ ఖండించి ఆ వార్తాపత్రికలు అరబ్ విచ్ఛిత్తికి పాటుపడుతున్నారన్నారు

పొంబాయి మార్కెటు

పొంబాయి, అక్టోబర్ 3:

వెండి కిలో	రు. 206 20
బంగారం కిలో	రు 124-95
నగలు	రు. 96 75

మనోల్లాసము కలిగించే తళ్లపడక మిశ్రమం
బెంగాల్ కెమికల్
గోల్డన్ ఆమ్లా
హెయిర్ ఆయిల్
దీనిశ్రేష్ఠత, సుజాతపరిపాటిలేనిది. ఒక్క గాలెంట్రుకలకు పెంచుటకు దీని ఉత్తమ మైనది

నేటినుంచే ప్రారంభించండి
పెద్దపాపు అన్నింటిలో అలంకరణ
బెంగాల్ కెమికల్
కలకత్తా బొంబాయి కాన్పూరు మద్రాసు రాష్ట్రాలకు డిస్ట్రిబ్యూటర్లు మెసర్స్: ఆర్ ఎస్ గాంధీ & కంపెనీ 59, బందరువీధి మద్రాసు
ఆంధ్రరాష్ట్రానికి డిస్ట్రిబ్యూటర్లు మెసర్స్ సత్యనారాయణ ఫార్మసీ, కమ్మరివీధి, విజయవాడ & విజయనగరం

ఇంక్ అనకండి..
క్వింక్‌ను అని అడగండి!

క్వింక్ ఒక్కటే పార్కర్-X ను గలిగియున్న నీలిమసిరా
వైశాల్యపరచి కాపాడును
చెలపార్క్ కంపెనీ లిమిటెడ్

డి. వి. కే రైల్వే ప్రాజెక్టులు

ఈ క్రింద వివరించిన పనిని పట్టి యిచేయుటకు సీల్డు టెండర్లు కోరబడుతున్నవి.

పనుల నెం.	టెండరు నెంబరు	టెండరు తెరచుతేది	పట్టి యిచేయ వలసిన పనుల	టెండరు ఫారంఖరీదు
1.	S/DBK/W/Gb2/255 61B/104/Pt. I	2-11-61	300కి పి పెట్రోమాక్స్ లాంపులు —144 నెంబర్లు	రు. 2
2	S/DBK/W/Gb2/255 61B/104/Pt II	2-11-61	400కి పి పెట్రోమాక్స్ లాంపులు —144 నెంబర్లు	2
3	S/DBK/W/F1/803/ 61C	6-11-61	5/16" డియామీటరుగల జి ఐ క్రాంప్ బోల్టులు నట్లతో పూర్తి గానూ, 'ఎల్' టైపు 9 1/2"×3"×1" (6"×3" ఫ్లాంజ్ సహా) 100198 నెంబర్లు	2

టెండరు ఫారము ఖరీదును రొఖముగా లేక మనియార్డరుగా, లేక ఇండియన్ పోస్టల్ ఆర్డరుగా ఎఫ్ ఎ & సి ఎ సి, డి వి కే రైల్వే ప్రాజెక్టు, కలకత్తా పేర చెల్లించి (ఈ సొమ్ము తిరుగరాదు) కంట్రోలర్ ఆఫ్ స్టోర్సు డి వి కే రైల్వే ప్రాజెక్టు, 42, హేమచంద్ర వీధి, కలకత్తా-23 వారివద్ద నుండి, పదరు టెండరు ఫారములు పొందవచ్చును

కంట్రోలర్ ఆఫ్ స్టోర్సు,

లేఖలను త్వరితగతిగా సార్టుచేసి, బట్వాడా చేయడానికి వీలుగా పెద్ద పెద్ద పట్టణాలు దాదాపు అన్నీ పోస్టల్ జోన్‌లుగా విభాగించబడినవి. మీ ఉత్తరాలు అతి తొందరగా బట్వాడా అయ్యేటట్టు దూసుకోండి! జోన్ నెంబరుతో సహా పూర్తిగా చిరునామా వ్రాయండి

ఉదయ వ్రాసి పోనిలో మీ చిరునామాలో మీ జోన్ నెంబరు మీకు దయచేసి తెలియజేయండి

చిరునామాను పూర్తి చేస్తుంది
మీకు ఇతోధికంగా సేవచేయడానికి
మాతో సహకరించండి

DA 60/37



ఐ.ఒ.బి వారి రికరింగ్ డిపాజిట్ స్కీములో మీరు, 34 లేదా 46, లేదా 85 నెలంపాటు ప్రతి నెలా కొంత మొత్తం పొదుపు చేస్తే గడువు తీరగానే అది ఈ క్రింది విధంగా పెద్ద మొత్తమై మీ చేతికి అందుతుంది.

